# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 343 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.13.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## ఎల్లుండి నుంచి 'భూ భారతి' అమలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12**

భూ భారతి చట్టాన్ని ఈనెల 14 నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో అమల్లోకి తేనుంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. భూ భారతి పోర్టల్ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ పోర్టల్పై ప్రతి మండలంలో కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సమావేశం కానున్నారని తెలుస్తోంది. విభజన సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఇందుకోసం ఏపీ సీఎం చంద్రబాబు చొరవ చూపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టాక 2024 జులైలో తొలిసారి ఇరువురూ భేటీ అయ్యారు. అప్పట్లో ప్రజాభవన్ లో జరిగిన ఈ సమావేశంలో విభజన సమస్యలపై చర్చలు జరిపారు. విడిపోయి పదేళ్లయినా చట్ట ప్రకారం జరగాల్సిన పంపకాలు పూర్తికాకపోవడంపై ఇరువురు ముఖ్యమంత్రులు దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు. అయినప్పటికీ ఇంకా పరిష్కృతం కాని సమస్యలపై తాజాగా మరోమారు భేటీ కావాలని ఏపీ సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ముఖ్యమంత్రుల భేటీకి సంబంధించి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## తిరుమలలో మరో అపచారం



**తిరుమల నివాస్ న్యూస్ ఏప్రిల్ 12**

శ్రీవారి దర్శనానికి పాదరక్షలతో మహా ద్వారం వరకు వచ్చిన భక్తులు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి పాదరక్షలు ధరించిన భక్తులు. మూడు ప్రాంతాల్లో తనిఖీ చేసిన గుర్తించని టీటీడీ విజిలెన్స్ దారుణంగా విఫలమైన భద్రతా అధికారులు. తిరుమలలో వరుస అపచారాలు జరుగుతున్న.. టీటీడీ నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు.

## 50 ఎకరాలపై కన్ను..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 12 : కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక.. అక్రమార్కులు అడ్డూ అదు పు లేకుండా పోతున్నది. ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు.. క్షణాల్లో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తూ కబ్జాకు పాల్పడుతున్నారు. శంషాబాద్‌లోని రూ.10వేల కోట్ల విలువైన 50 ఎకరాలను కబ్జా చేసేందుకు పన్నాగం వేశారు. శంషాబాద్ పట్టణంలోని హెచ్ఎండీఏకి చెందిన 50 ఎకరాల భూమిని మలక్‌పేటకు చెందిన యహియా ఖురేషీ, వట్టెపల్లికి చెందిన మహ్మద్ మొయినుద్దీన్ గతంలోనే కబ్జా చేసేందుకు ప్రయత్నించగా, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది.

## పంట నష్టపరిహారం చెల్లిస్తా ఇలా నిర్వాసితులకు ఇంగరం వెల్లి కట్టిస్తాం మంత్రి సీతక్క

**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 12**

గోవిందరావుపేట మండలం లో పంట నష్టపరిహారం చెల్లిస్తాం. ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం. మంత్రి సీతక్క ములుగు వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం



నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి రోజే భూభారతి రెవెన్యూ చట్టం అమలు?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12**

ధరణి పోర్టల్? స్థానంలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం ఈనెల 14న ప్రజలకు అంకితం చేయనుంది. అంబేడ్కర్? జయంతి రోజున సాయంత్రం 5 గంటలకు శిల్పారామం వేదికగా సీఎం రేవంత్? రెడ్డి భూభారతిని ఆవిష్కరించనున్నారు. తద్వారా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతం లో కలిపినట్లు అవుతుం దని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల సమయంలో కాంగ్రెస్? పార్టీ ఆరోపించింది. అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ స్థానంలో భూభారతిని తీసుకొచ్చింది. ఎన్నికల హామీ అమలులో భాగంగా ధరణి స్థానంలో భూభారతి పేరుతో రెవెన్యూ చట్టం–2025 చట్టాన్ని తీసుకొ చ్చింది. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి అంటూ నాలుగు అంచల్లో ధరణి పోర్టల్‌కు చెందిన సమస్యల పరిష్కారానికి అవకాశం ఇచ్చింది. ఫలితంగా సాధా బైనామాలు మినహా ధరణి సమస్యలు దాదాపు సమసి పోయాయని అధికారులు చెబుతున్నారు. సాఫ్ట్?వేర్? మార్చేందుకే 4 నెలలు : అయితే గత డిసెం బర్ నెలలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాఫ్ట్‌వేర్ మార్చేందుకు దాదాపు నాలుగు నెలలు పట్టినట్లు అధికారులు



చెబుతున్నారు. చట్టం అమలుకు అవసర మైన నిబంధనలు కూడా రూపకల్పన కావడంతో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొచ్చేందు కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈనెల 14 సాయంత్రం 5 గంటలకు హైటెక్ సిటీ శిల్పారామం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభా రతిని ప్రజలకు అంకితం చేస్తారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొ స్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

## సుప్రీం తీర్పుతో 10 చట్టాలకు గెజిట్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చెన్నై : తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఆత్మస్థైర్యంతో గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేసింది. ఇలా చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తమిళనాడు ప్రభుత్వం శుక్రవారం ఈ చర్యలు చేపట్టింది. ఈ చట్టాలను గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదం తెలపకపోవడంతో ప్రత్యేక సమావేశంలో వాటిని తిరిగి ఆమోదించారు. ఆ తరువాత రాష్ట్రపతికి గవర్నర్ పంపించారు. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను తప్పుగా రాష్ట్రపతికి పంపడంపై సుప్రీం విచారణ జరిపి, ఈ నెల 8న కీలక తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను




గవర్నర్‌కు సమర్పించిన 2023 నవంబర్ 18న ఆ బిల్లులు ఆమోదం పొందినట్టుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.




## మాగనూర్ లో ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర...



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనుర్.మండల. కేంద్రంలో.హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి గ్రామ పురవీధుల గుండా ప్రధాన రహదారి ఇరువైపులా హన్ మాన్ దేవాలయం వరకు ఘనంగా శోబా యాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు కే కృష్ణయ్య. పురుషోత్తం రెడ్డి .వాకిటి శ్రీనివాస్ .మధుసూదన్ రెడ్డి.మాజీ సర్పంచ్ రాజు. అశోక్ గౌడ్. తంగిడి వెంకటయ్య. రమేష్ గౌడ్ .ఉజ్జల్లి వెంకటయ్య. ముష్టి లక్ష్మన్న. వెంకటరెడ్డి,సుమంత్ . కురువ సిద్ధప్ప గడ్డం నరేష్ , వెంకటేష్ గౌడ్ ,బాలు గౌడ్ ,ఆంజనేయులు గౌడ్ ,అశోక్ గౌడ్ ,భారత్ కుమార్ ,రమేష్ ,వినోద్ ,వేణు ,శంకర్ ,అక్షయ్ ,శశి తదితరులు యువకులు పాల్గొన్నారు

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి

శనివారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నిశాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామని,కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు మహనీయుల చరిత్ర పై అవగాహన కలిగి ఉండాలి: ఇంజనీర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.మధుకర్

### అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భారత దేశములోని యువతలో నాయకత్వాన్ని పెంపొందించే దిశగా గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరిపే విధముగా ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు మహనీయుల చరిత్ర పై అవగాహన కల్పించాలని ఇంజనీర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.మధుకర్ 29 రాష్ట్రల ప్రతినిధులతో జరిగిన జూమ్ మీటింగ్ లో సూచించారు. అంబేద్కర్ అందరివాడుగా ప్రచారములో ఉన్నప్పుడే అసలయినా ఘన నివాళి. ఆర్టికల్ 40,41,42 ఆహ్వానం పెంచుకోని,తొందరగా అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ యువత ఉన్నత స్థానాలకు వెళ్ళడానికి కేవలము చదువు తో మాత్రమే సాధ్యమని అందుకుగాను ప్రాథమిక విద్యను పొలోపేతం చేసినపుడే మెరుగైన ఫలితాలు వస్తాయని అదిశగా మన అందరం నవ సమాజ నిర్మాణం కోసం అన్నారు. అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం ప్రజలకు ఆహ్వానం కల్పిస్తూ దేశవ్యాప్తముగా ప్రయత్నం చేద్దామని పిలుపునిచ్చారు.

## ఓటర్ జాబితాపై సమీక్ష

నివాస్ న్యూస్ ప్రతినిధి

పెద్దాపురం : నియోజకవర్గ పరిధిలో ఓటర్ జాబితాపై బిఎల్ఒలు, ఇఆర్ఒలకు శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిఒ శ్రీరమణి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ ఓటర్ నివాసానికి 2 కిలోమీటర్ల దూరం మించి ఉండకూడదన్నారు. పోలింగ్ బూత్‌లో 800 నుంచి 1200 మంది లోపులో మాత్రమే ఓటర్లు ఉండాలన్నారు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను వారం రోజులలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా డిఎండబ్ల్యు, సిపిఓ మైనారిటీ నాయకులపై వివక్ష: మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ పాషా



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

భద్రాద్రి జిల్లా డిఎండబ్ల్యు, సిపిఓ సంజీవ్ రావు మైనారిటీ నాయకులపై వివక్ష ఎందుకు చూపుతున్నారు...రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహనా సదస్సును ఎప్పుడో నిర్వహించాల్సిన మీరు ఆన్లైన్ ప్రక్రియ గడువు ముగుస్తున్న క్రమంలో పెట్టడాన్ని మేం నిలదిస్తామనే కదా మమ్మల్ని మీరు అవగాహనా సదస్సుకు ఆహ్వానించకుండా అవమానించారని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీ నాయకుల పట్ల ఉద్దేశ్య పూర్వకంగా చిన్నచూపు చూస్తున్న మీ పక్షపాత వైఖరిని మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్ తో పాటుగా,రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందనీ... కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ పాషా అన్నారు.

## ఉద్యోగానికి అని వెళ్ళి రెండు రోజులైన తిరిగిరాని కొడుకు కోసం ఎదురు చూస్తున్న తల్లి



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చల్ జిల్లా : జవహర్ నగర్ పోలిస్టేషన్ పరిధిలోని శివాజీ నగర్ లో నివాసం ఉంటున్న మంజులాదేవి సురేష్ దంపతులకు ముగ్గురు పిల్లలు కలరు అందులో మొదటి కుమారుడైన కార్తీక్ 22 సంవత్సరాలు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. తేదీ 11.04.2025 రోజున సాయంత్రం 5 గంటల సమయంలో డ్యూటీ కి వెళుతున్నాను అని చెప్పి తిరిగి ఈ రోజు వరకు కూడా ఇంటికి రాలేదు. అయితే కార్తీక్ తల్లి మంజులాదేవి కార్తీక్ ఉద్యోగం చేసే ఆఫీస్ కి ఫోన్ చేయగా వారు కార్తిక్ డ్యూటీ నుండి వెళ్లిపోయారని చెప్పినారు. అదేవిధంగా కార్తీక్ తల్లీ చుట్టుపక్కల వారికి బంధువులకు ఫోన్ చేయగా ఎక్కడ ఆచూకీ దొరకలేదు. కావున కార్తీక్ తల్లి మంజులాదేవి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న జవహర్ నగర్ పోలీసులు.

## మక్తల్ లో ఘనంగా హనుమాన్ జయంతి. శోభ యాత్ర.



నీవాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి 18.కేజీల పంచలోహ శ్రీ ఆంజనేయస్వామి వారి విగ్రహాన్ని పడమటి ఆంజనేయస్వామి వారి ఆలయానికి సమర్పించారు. ఈ సంధర్బంగా వారు ఆలయంలో స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## బిజ్వార్ లో ఘనంగా శ్రీ పడమటి అంజన్న స్వామి జయంతి..





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఆదివారం శ్రీ వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ పడమటి ఆంజనేయస్వామివారికి ఆలయ పూజారి నరసింహ చారి జోషి,రవికుమార్ జోషిలచే బ్రాహ్మీ ముహూర్తంలో సుప్రభాత సేవ,పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ,మహా మంగళహారతి చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.స్వామివారికి రాత్రి డోలారోహణం,పల్లకి సేవను నిర్వహించారు.ఈ సందర్భంగా పడమటి ఆంజనేయ స్వామి భజన మండలిచే అడుగుల భజన,చెక్కభజన,శ్రీరామ నామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని భక్తి పారవశ్యంలో ముంచెత్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య,మెంబర్స్ చాకలి వెంకటప్ప,సుధాకర్ రెడ్డి, మహేష్ గౌడ్,పోలీస్ అనిమిరెడ్డి,రాజా గౌడ్,గుడిసె శేఖర్,ఉప్పు రాజు,ఉప్పు కృష్ణయ్య,గున్నపోల్ల రఘు, ఆనంద్,గోవింద్ రెడ్డి,పొర్ల వెంకటేష్,పొర్ల శ్రీనివాస్,అరుణ తాయప్ప,శశికళ, సీతారాములు గౌడ్,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల మాధవ్ ను రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలింపు.

ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

మొదట నెల్లూరు జైలుకు రిమాండ్ కోసం పంపాలని ఆదేశించిన జడ్జి. నెల్లూరు జైలులో ఇబ్బందులు ఉన్నాయని కోర్టుకు తెలిపిన పోలీసులు. గుంటూరు జైలు ద్వారా రాజమహేంద్రవరం పంపాలన్న న్యాయమూర్తి. గుంటూరు జైలులో సంతకాలు చేసిన తర్వాత రాజమహేంద్రవరం తరలింపు. మాధవ్ తో పాటు మిగతా ఐదుగురిని రాజమహేంద్రవరం తరలింపు. ఈనెల 24 వరకు గోరంట్ల మాధవ్ కు రిమాండ్ విధింపు.




## గౌలి గూడ నుండి తాడ్‌బండ్ వరకు హనుమాన్ శోభా యాత్ర

### హనుమాన్ శోభా యాత్రతో మారుమోగిన హైదరాబాద్ నగరం
### విశ్వ హిందూ పరిషత్, జై భజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్
### ఆధ్వర్యంలో లక్షలాది భక్తులు రోడ్డెక్కి ఐక్యతకు నిదర్శనంగా శోభాయాత్ర నిర్వహణ







హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

వీరహనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని గౌలి గూడ రామ్ మందిరం నుండి తాడ్‌బండ్ ఆంజనేయ స్వామి ఆలయం వరకు నిర్వహించిన హనుమాన్ శోభా యాత్ర నగరాన్ని భక్తిశ్రద్ధల మేళవింపుగా మార్చింది. విశ్వ హిందూ పరిషత్, జై భజరంగ్ దళ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంస్థ (ఆర్ ఎస్ ఎస్) కార్యకర్తల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లక్షలాది భక్తులు జై శ్రీ రామ్, జై హనుమాన్ నినాదాలతో నగరాన్ని మారు మ్రోగించారు.

భక్తి, శక్తి, ఐక్యతకు నిదర్శనంగా మారిన యాత్ర:

పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది, హనుమాన్ భక్తుడు మాట్లాడుతూ,

“ఈ శోభా యాత్ర భక్తుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. హనుమాన్ జయంతి సందర్భంగా నగరమంతా భక్తితో నిండిపోయింది. ఇది హిందూ ధర్మం గొప్పతనం, దేశ ఐక్యతకు బలం చేకూర్చే పవిత్ర సందర్భం.” అని హర్షం వ్యక్తం చేశారు.

పాత బస్తీ మార్గంలో పీఠాధిపతుల శక్తి నృత్యాలు:

కర్మాన్ ఘాట్ నుండి పాతబస్తీ వరకు కొనసాగిన మరో విభాగంలో పీఠాధిపతులు కరాళ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలతో లక్షలాది భక్తుల హృదయాలను అలరించారు. దేశ వ్యాప్తంగా వచ్చిన భక్తులు ఐక్యంగా, ముక్త కంఠంతో “జై శ్రీ రామ్”, “జై హనుమాన్” నినాదాలు చేశారు.

హనుమాన్ భక్తుల విశ్వాసానికి ప్రతిరూపం:

ఈ యాత్రలో పాల్గొన్న వారంతా ఒకే దారిలో, ఒకే ధ్యేయంతో ధర్మాన్ని కాపాడే ఉద్యమంగా ముందుకు సాగారు. పత్రికా రిపోర్టులు తెలిపిన ప్రకారం, నగరంలోని ప్రధాన రహదారులన్నీ పచ్చని కండువాలతో, భక్తి రథాలతో, శంఖధ్వనులతో నిండిపోయాయి. ఆకర్షణీయ రథాలు, బీభత్స రుద్ర నృత్యాలు, హనుమాన్ రూపకల్పనలతో నగరం ఒక పండుగ వాతావరణాన్ని పొందింది. లక్షలాది భక్తులు పాల్గొని జై శ్రీ రామ్ నినాదాలతో నగరాన్ని మారుమోగించారు విశ్వ హిందూ పరిషత్, జై భజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ సమన్వయంతో ఘనంగా నిర్వహణ కర్మాన్ ఘాట్ – పాత బస్తీ మార్గంలో డప్పులు, నృత్యాలతో భక్తి రేణువులు విరజిమ్మాయి సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి హనుమాన్ చరిత్రను విశదీకరించి మాట్లాడిన అభిప్రాయాలు హనుమాన్ లీలలు, చమత్కారాలు ప్రస్తావిస్తూ హిందూ సనాతన ధర్మ మహిమ చాటి చెప్పిన దృశ్యాలు ఈ శోభా యాత్ర భక్తుల ఐక్యత, ధర్మం పరిరక్షణ, దేశభక్తి అనే మూడు మూల సూత్రాలపై నిలబడి, సమాజాన్ని చైతన్యపరుస్తోంది. ఇది కేవలం ఒక యాత్ర మాత్రమే కాదు – ఇది ఒక్కో మనిషిలో హనుమాన్ తత్వాన్ని ప్రబోధించే ఉద్యమం.

## కొనుగోలు సిబ్బందికి కడగండ్లు

కాకినాడ ప్రతినిధి రైతుల సంక్షేమం కోసమే తామ ప్రభుత్వం పని చేస్తుందన్నట్లుగా పాలకులు గొప్పలు చెబుతున్నప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాత్కాలిక పద్ధతిలో నియమించిన సిబ్బందికి మాత్రం వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గత ఖరీఫ్ సమయంలో ధాన్యం సేకరణలో కీలకంగా వ్యవహరించిన సిబ్బందికి రబీ సీజన్ వచ్చినప్పటికీ మూడు నెలల జీతాలు ఇవ్వలేదు.ఇచ్చేది అరకొర వేతనమే అయినా వాటితోనే కుటుంబాలను పోషించుకునే వీరి పరిస్థితి ప్రస్తుతం ఆగమ్య గోచరంగా మారింది.ఇప్పుడు రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసంఆకలితో అలమటిస్తూ ఎలా పని చేయాలంటూ సిబ్బందిఈ సందర్భంగా అధికారుల తీరుని ప్రశ్నిస్తున్నారు.జిల్లాలో ప్రధానంగా వరి పండించే రైతులు ఎక్కువగా ఉన్నారు.

## పచ్చదనాన్ని భావి తరాలకు ఆస్తులుగా పంచిన వనజీవి రామయ్య: లగడపాటి రమేష్



నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి

వనజీవి రామయ్య లేని లోటు భూతల్లికి తీరనిలోటు. రామయ్య జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకం. వనజీవి అకాల మరణంతో తెలంగాణ ప్రకృతి ఓ యోధుడిని కోల్పోయింది. ప్రపంచ పర్యావరణం కోసం రామయ్య కృషి చిరస్కరణీయం. పర్యావరణానికి తీరని లోటు. ప్రపంచ పర్యావరణ వేత్తని కోల్పోయాం. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సామాజికవేత్త ప్రకృతి ప్రేమికుడు శ్రీనగర్ కాలనీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ అన్నారు. కుటుంబ సభ్యులందరికీ, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

## వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

ముందు సభకు అనుమతించకపోవడంతో హైకోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు కేసు కోర్టులో ఉండగా సభకు అనుమతిచ్చిన పోలీసులు ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోలీసుల అనుమతితో కోర్టులో వేసిన కేసును విత్ డ్రా చేసిన బీఆర్ఎస్ నాయకులు.

## విజయవాడలో ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు

### జర్నలిస్టులకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వీ రమణ



విజయవాడ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

విజయవాడలో రెండు తెలుగు రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు 2025 అందించే కార్యక్రమానికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ విచ్చేశారు.. కళా తోరణంలో ఉన్న తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన జర్నలిస్టులకు అభివాదం చేస్తూ ఆయన వేదిక వద్దకు ముందుకు సాగడం విశేషం..

## పి ఎం జె ఏ వై స్కీమ్ ఒక్కో కుటుంబానికి ఉచితంగా రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

పి ఎం జె ఏ వైస్కీమ్.. ఒక్కో కుటుంబానికి ఉచితంగా రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఆరోగ్య బీమా కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏ బి పి ఎం జి ఏ వై పథకాన్ని తీసుకొచ్చింది. ఈ స్కీమ్ ద్వారా ఉచితంగా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తోంది. 70 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజనులు ఆస్పత్రిలో చేరినప్పుడు 25 రకాల హెల్త్ ప్యాకేజీలను అందిస్తోంది. చికిత్సకు సంబంధించిన ప్రీ, పోస్ట్ హాస్పిటలైజేషన్ వంటి అన్ని ఖర్చులను దీనిలో చేర్చారు. వివరాలకు https://www.myscheme.gov.in/schemes/ab-pmjay వెబ్‌సైట్‌ని సందర్శించగలరు.

## పాస్ కాని వారు నిరాశ చెందొద్దు : మంత్రి లోకేష్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని మంత్రి లోకేష్ అన్నారు. ఉత్తీర్ణత కానివారు నిరాశ చెందవద్దని, రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ రాయాలని సూచించారు. విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలని, జీవితంలో ఉన్నతస్థితికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

## ఏపీలో హైస్కూల్ ప్లస్ లలో ఇంటర్ పై కీలక నిర్ణయం

అమరావతి నివాస్ న్యూస్ 12

ఏపీలో గత ప్రభుత్వం ప్రారంభించిన 294 హైస్కూల్ ప్లస్లలో ఇంటర్ ను ఈ ఏడాదీ కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో పనిచేసే టీచర్లకు అక్కడే కొనసాగేలా లేదా బదిలీ కోరుకునేలా అవకాశం కల్పించింది. మరో 210 చోట్ల ఇంటర్ విద్యను తిరిగి ఇంటర్మీడియట్ శాఖకు అప్పగించనుంది. అందులోని టీచర్లను వెనక్కు తీసుకుని వారిని ఇతర స్కూళ్లలో నియమించనుంది. అలాగే 900 హైస్కూళ్లలోప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు త్వరలో అనుమతులు ఇవ్వనుంది.

## ఏపీలో మే 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు




అమరావతి నివాస్ న్యూస్ 12

ఏపీలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష తేదీలు వచ్చేశాయ్. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు వివరాలను వెల్లడించారు. మే 12నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9నుంచి 12గంటలకు, మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఫెయిల్ అయిన విద్యార్థులు... ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఫీజులు చెల్లించుకోవచ్చు. ఏప్రిల్ 22వ తేదీ వరకు గడువు ఉంటుంది.

# రాహుల్, సోనియా గాంధీల ఆస్తులు స్వాధీనం చేసుకుంటున్న ఈడీ

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియా గాంధీల ఆస్తులు స్వాధీనం చేసుకుంటున్న ఈడీ ఏప్రిల్ 11న ఢిల్లీ, ముంబై, లక్నోలోని ప్రాపర్టీ రిజిస్ట్రార్లకు నోటీసులు జారీ చేసిన ఈడీ అసోసియేట్ జర్నల్ లిమిటెడ్‌కి చెందిన ఈ ఆస్తుల్ని రాహుల్, సోనియా గాంధీ యాజమాన్యంలోని యంగ్ ఇండియన్ కంపెనీ ద్వారా కొనుగోలు చేయబడ్డాయి సోనియా, రాహుల్ గాంధీ యాజమాన్యంలోని యంగ్ ఇండియన్, ఏ జె ల్ యొక్క రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కేవలం రూ.50 లక్షలకు స్వాధీనం చేసుకున్నట్లు కనుగొన్న ఈడీ కాంగ్రెస్ నియంత్రణలో ఉన్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (కే జే యల్)పై జరిగిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తుల స్వాధీనం కోసం శనివారం నోటీసులు జారీ చేసిన ఈడీ ఢిల్లీలోని ఐటీఓలోని హెరాల్డ్ హౌస్, ముంబైలోని బాంద్రా ప్రాంతంలోని ఆస్తిని, లక్నోలోని




బిశేశ్వర్ నాథ్ రోడ్‌లోని ఏజేఎల్ భవనాన్ని ఖాళీ చేయాలని ఈడీ నోటీసులు మనీలాండరింగ్ నిరోధక చట్టం ( పి ఎం ఎల్ ఏ)లోని సెక్షన్ (8),రూల్ 5(1) కింద ఈ ఆస్తుల్ని స్వాధీనం చేసుకున్న ఈడీ యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మెజారిటీ వాటాలు.. వీరికి ఒక్కొక్కరికి 38 శాతం వాటాలు ఉన్నట్టు గుర్తింపు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు!

### ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
### పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల
### ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత
### మంత్రి నారా లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు

అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

అమరావతి: ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.

పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల పరంగా చూసుకుంటే ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 34శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 55శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత

ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయానికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.

మంత్రి లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల



పనితీరులో గణనీయమైన మార్పు

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్ మెంట్ చేయడం జరిగింది. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించడంతో పాటు విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం జరిగింది. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలవడం జరిగింది. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్ ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న సిలబస్ పై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరిగింది. టేక్ కేర్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణణ శాతం గణనీయంగా పెరిగింది.

## సానుకూల వాతావరణంలో ముగిసిన చర్చలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

మస్కట్ : ఒమన్ రాజధాని మస్కట్‌లో శనివారం అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన నిర్మాణాత్మకమైన చర్చలు ముగిశాయని ఇరాన్ పేర్కొంది. రెండున్నర గంటల పాటు ఈ పరోక్ష చర్చలు జరిగాయని, వచ్చే వారం కూడా ఈ చర్చలు కొనసాగించేందుకు ఉభయ పక్షాలు అంగీకరించాయని తెలిపింది. ఇరాన్ ప్రతినిధి బృందానికి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి నేతృత్వం వహించగా, అమెరికా బృందానికి ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్ నాయకత్వం వహించారు. మస్కట్‌లో పరోక్ష చర్చలు ముగిసిన తర్వాత ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో ఈ ఇరువురు అధికారులు కొద్ది నిముషాల సేపు మాట్లాడుకున్నారని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ చర్చల్లో అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే మిలటరీ చర్య తప్పదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. తాము అణ్వాయుధాల కోరుకోవడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమపై అమలవుతున్న ఆంక్షలు ఎత్తివేయాలని మాత్రమే కోరుకుంటున్నామని తెలిపింది. అణు అంశంపైన మాత్రమే చర్చలు కేంద్రీకృతం కావాలని ఇరాన్ పట్టుబట్టింది. రక్షణ సామర్థ్యాలపై ఎలాంటి చర్చలు జరిగే అవకాశాలు లేవని తోసిపుచ్చింది. చర్చల అనంతరం ఇరాన్ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అణు అంశంపై, ఆంక్షల ఎత్తివేతపై అమెరికాతో చర్చలు ముగిశాయని పేర్కొంది. పరస్పర గౌరవం ప్రాతిపదికన నిర్మాణాత్మకమైన, సానుకూల వాతావరణంలో ఈ చర్చలు సాగాయని పేర్కొంది. శనివారం నాటి చర్చలు స్నేహపూరితమైన వాతావరణంలో జరిగాయని



ఒమన్ తెలిపింది. సక్రమ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఉద్దేశించి చర్చల ప్రక్రియను ప్రారంభించినందుకు ఇరాన్, అమెరికా అధికారులకు ఒమన్ విదేశాంగ మంత్రి బాదర్ అల్బూసైది కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకోవడానికి, అంతిమంగా ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, భద్రతలు, సుస్థిరతను సాధించేందుకు దారి తీయగల అనుకూలమైన స్నేహ వాతావరణం నెలకొందని మంత్రి పేర్కొన్నారు. ఒమన్‌లో చర్చలపై అమెరికా నుండి ఇంతవరకు ఎలాంటి వ్యాఖ్యలు వెలువడలేదు.

ఆర్థిక రాయితీలపైనే ఇరాన్ దృష్టి

ప్రస్తుతం తమపై అమలవుతున్న కఠినమైన ఆంక్షల నేపథ్యంలో కొన్ని ఆంక్షలనైనా ఎత్తివేస్తే తమకు ఆర్థిక అవకాశాలు వస్తాయని ఇరాన్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికాతో ఇందుకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తోంది. ట్రంప్, ఆయన దూత విట్‌కాఫ్‌లు వ్యాపారవేత్తలు, పెట్టుబడుల అవకాశాల గురించి వారు ఆలోచిస్తూ వుంటారు,

# ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యం

నివాస్ న్యూస్ ప్రతినిధి కాకినాడఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యంగా పని చేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కాకినాడలోని రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో బొప్పరాజు మాట్లాడారు. రెవెన్యూ వ్యవస్థలో వస్తున్న మార్పులు, నూతన సాంకేతికతను తెలియజేసేందుకు రెవెన్యూ ఉద్యోగులకు కోసం ఒక రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి వారికి తగు శిక్షణను ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. తక్షణమే పిఆర్‌సి కమిషనర్‌ను నియమించాలని, దీనికి ఎటువంటి ఖర్చు ప్రభుత్వానికి అదనంగా అవ్వదని ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను వేగంగా పనిచేయాలని, ప్రభుత్వం పారదర్శంగా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అన్ని శాఖలలో ప్రభుత్వానికి రెవెన్యూ చాలా కీలకమైందని ఇందులో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు కింది స్థాయి వారు లేకపోవడంతో పనులు ఆలస్యమై ప్రజల్లో తమ శాఖపై చులకన భావం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో 15 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉంటే వారిలో 2 వేల మందిని మాత్రమే రెగ్యులర్ చేశారని మిగిలిన వారు చాలా ఆందోళనలో ఉన్నారన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తారేమోనన్న భయంలో ఉన్నారని అందువల్ల వారికి భరోసా కల్పించాలన్నారు. ఆప్కాస్ ద్వారా నియామకం పొందిన వారికి ఏజెన్సీ మార్పు చేస్తారేమోనని ఆందోళనగా ఉన్నారన్నారు. వారికి కూడా ఉద్యోగులకు భరోసా కల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఐఆర్ ఇవ్వాలని, మూడు డిఎలు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత అక్టోబర్ నెల నుంచి ప్రభుత్వం గ్రాడ్యుటీ ఇవ్వలేదన్నారు.

# 87వ వార్డులో హనుమాన్ జయంతి విశిష్ట పూజలు



గాజువాక, నివాస్ న్యూస్. ,ఏప్రిల్ 12

మహావిశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 87వ పరిధి కణితి కళింగ వీధిలో శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం జలాభిషేకం, నిమ్మకాయలు దండ గారెలు దండలతో, తమలపాకులతో పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ప్రగడ శంకర్రావు, ప్రగడ శ్రీనివాస్, కె.వి నారాయణ, బొడ్డ సన్యాసిరావు, ముద్దపు దామోదార్, బోండా గోవిందరాజులు, పి లీల ప్రసాద్, బడగల రాము, మూడు శ్రీనివాస్, ప్రగడ అప్పలనాయుడు,అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# నేడే ఇంటర్ పరీక్ష ఫలితాలు



అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తు న్న ఏపీ ఇంటర్ ఫలితాలు కొద్ది గంటల్లో విడుదల కానున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తున్నట్లు ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలను ఒకేసారి అందుబాటు లోకి తెస్తున్నట్లు పేర్కొన్నా రు.'మన మిత్ర' సేవల ద్వారా ఇంటర్ ఫలితాలను వాట్సప్‌లోనూ అందించేం దుకు విద్యాశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎదురు కాల్పులు?



చత్తీస్ గడ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ బీజాపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.. జిల్లా నేషనల్ పార్క్ ఏరియా అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. ఇంకా పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందే అవకాశం ఉందని, ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంద్రావతి టైగర్ రిజర్వుడు ఫారెస్టులో మావోయిస్టులు ఉన్నట్లు నిర్థిష్టమైన సమాచారంతో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసు పడడటంతో వారి మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. మధ్యాహ్నం వరకు రెండు వైపులా అడపాదడపా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారని తెలిసింది. గాయపడిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## విశాఖలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లులు దగ్ధం

విశాఖ కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టం అమలును వ్యతిరేకిస్తూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం మహిళలకు మేలు జరుగుతుందని చెబుతున్నారని,ఇది పచ్చి అబద్ధం అన్నారు.

# పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మృతి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందారు. దరిపల్లి రామయ్య స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలంలోని ముత్త గూడెం అక్కడే ఐదవ తరగతి వరకు చదువుకు న్నారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు చెప్పిన మొక్కలు పెంపకం పాఠాలు రామయ్యను బాగా ప్రభావితం చేశాయి.. ఆయన మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రామయ్య మరణం సమాజానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యుల కు తన ప్రాగాఢ సాను భూతి తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవి రామయ్య అని సీఎం రేవంత్ అన్నారు. ఆయన సూచించిన మార్గాలు నేటి యువతకు మార్గదర్శకం అని సీఎం రేవంత్ అన్నారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రాస్థిస్తున్నట్టు సీఎం రేవంత్ తెలిపారు.

# బోర్డర్ లో ఎదురు కాల్పులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

జమ్మూ కాశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్‌లో ఈరోజు ఉదయం ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. నియంత్రణ రేఖ వెంబడి చొరబాటు ప్రయత్నాన్ని భారత సైన్యం తిప్పికొట్టింది. ఈ కాల్పుల్లో ఒక సైనికుడు తీవ్రంగా గాయపడ్డాడు. నియంత్రణ రేఖ వెంబడి జరిగిన కాల్పుల్లో ఒక జూనియర్ కమిషన్డ్ అధికారి తీవ్రంగా గాయపడినట్టు సైన్యం తెలిపింది. బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. పాకిస్థాన్ సైన్యం ఈ మధ్య పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోం ది. ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి చొరబాటుకు ప్రయత్నించింది. దీన్ని భారత సైన్యం తీవ్రంగా తిప్పికొట్టింది. తాజాగా మరోసారి ఉల్లంఘించింది. దీంతో సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిందని అధికారులు తెలిపారు. కాల్పుల్లో మాత్రం ఒక సైనికుడు తీవ్రంగా గాయపడినట్లుగా పేర్కొంది.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే




నివాస్ న్యూస్ ప్రతినిధి

రామవరం, ఏప్రిల్ 12 : చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారం సందర్భాన్ని పురస్కరించుకుని రుద్రంపూర్‌లో కొలువైన గుండాల సాయమ్మ తల్లికి చుక్కబోనం, ఘటంకుండ కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ లోని సీతారామచంద్ర దేవాలయం నుండి బోనాలు, శివశక్తుల పూనకాలతో, డప్పు వాయిదాలతో అమ్మవారి నైవేద్యమైన చుక్క బోనాన్ని అమ్మవారిని సమర్పించేందుకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మవారి గుడి వద్దకు కాలినడకన వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పూజారి రవికుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి విగ్రహం 9వ ఇంక్లైన్ గ్రామంలో మట్టిలో కూరుకుపోయి ఉండగా అమ్మవారి వాక్కును అందుకున్న తాను రుద్రంపూర్ రెండు వజ్రాల కొండల నడుమ దాదాపు 25 ఏండ్ల క్రితం అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు చేస్తూ, సేవ చేస్తున్నట్లు తెలిపారు. పెనగడప మహాలక్ష్మీమ్మ, రాఘవపురం అంకమ్మతల్లి, గుండాల సాయమ్మ తల్లి అక్కా చెల్లెళ్లు. ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం పంచ లోహాలతో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి పూజారులు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కలు చెల్లించుకున్నారు.

# విజయోత్సవ తెలంగాణ







హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో తెలంగాణది తిండికి కూడా తన్లాడే పరిస్థితి. శోకమే తప్ప, సంతోషం ఎరుగని జీవితాలు. కూడుకు కూడా నోచుకోని కటిక దరిద్రం. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పాలకులు వచ్చారు, పోయారే తప్ప తెలంగాణ బిడ్డల స్థితిని మార్చలేదు. బతుకులు భారమై, జీవచ్ఛవంలా మారి జీవి విడవడం తప్ప మరో దిక్కులేని పరిస్థితి. రెక్కాడినా డొక్కాడని బతుకులు. కష్టం చేసేందుకు ఒంట్లో సత్తువ ఉన్నా.. దున్నేందుకు భూములే లేని పరిస్థితి. ఉన్నంతలో ఎవుసం చేద్దామంటే నీళ్లు ఉండవు. చెమట చుక్కే పెట్టుబడి.. అప్పులు, ఆర్తనాదాలే రాబడి. చెట్టుకొకరు, పుట్టకొకరు లెక్కన వలస పక్షుల్లాంటి బతుకులు తెలంగాణ బిడ్డలవి. ఆకలిచావులు, ఆత్మహత్యలతో చరిత్రగర్భంలో తెలంగాణ కలిసిపోయే దిశగా సాగుతున్న సమయంలో తెలంగాణ గాథల్లో నుంచి, ప్రజల బాధల్లో నుంచి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పురుడుపోసుకుంది. తెలంగాణ ప్రజల దుస్థితిని చూసి చలించిపోయిన కేసీఆర్.. మన బతుకులు మార్చేందుకు ఉద్యమ జెండా ఎత్తుకున్నారు. ఒకవైపు ప్రజా ఉద్యమాలు.. మరోవైపు రాజకీయ ఉద్యమం చేశారు. రాజీనామాలే అస్త్రంగా, ఉప ఎన్నికలే శస్త్రంగా చేసుకొని ముందుకుసాగారు. తెలంగాణ వద్దన్న వాళ్లతోనే 'జై తెలంగాణ' అనిపించారు. మిలియన్ మార్చ్, సాగరహారంతో తెలంగాణ కాంక్షను ఢిల్లీకి తెలిసేలా చేశారు. సకలజనుల సమ్మెతో తెలంగాణ బిడ్డల సెగ ఢిల్లీ పాలకులకు తగిలేలా చేశారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఎక్కని మెట్టు.. తొక్కని కడప లేదన్నట్టు జాతీయ పార్టీలన్నింటినీ ఏకం చేశారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. చాలా మంది తమ లక్ష్యాన్ని ముద్దాడాక రిలాక్స్ అయిపోతారు. ఏం చేయాలో తెలియక చేరాల్సిన గమ్యాన్ని మర్చిపోతారు. కానీ, కేసీఆర్ అలా కాదు. తెలంగాణ సిద్ధించక ముందే, మలి దశ ఉద్యమం జరుగుతున్న సమయంలోనే తెలంగాణ వస్తే పరిశ్రమలు తరలిపోతాయన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ పెద్దపెద్ద టెక్ కంపెనీల సీఈవోలతో సమావేశమై తమ పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. విద్య, వైద్యం తదితర ముఖ్యమైన రంగాల్లో ఏ విధంగా ముందుకువెళ్లాలనే విషయమై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఆగం కాకూడదని తన ఆలోచనలకు ఆచరణరూపం ఇవ్వాలని ఉద్యమకారుడే పాలకుడి అవతారమెత్తారు. ఎన్నో పథకాలు, పనులు చేసి, స్వరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి పరిగెత్తించి, తెలంగాణ బిడ్డలు పాలితులే కాదు, పాలకులు కూడా అని చాటిచెప్పారు. తెలంగాణ అగమైపోతదని నవ్వినోళ్ల నోళ్లు మూయించారు.

పరాయి పాలనలో ఆగమై, కాటికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తెలంగాణను అనతికాలంలోనే అభివృద్ధికి నిలయంగా మార్చారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మారుమూల ప్రాంతాల్లోని తండాలు, గూడేలోని గల్లీ గల్లీకి సీసీ రోడ్లు వచ్చాయి. కంపచెట్ల స్థానంలో హరితహారం మొక్కలు మొలిచాయి. బడులు, గుడులు, గోపురాలు, పల్లెప్రగతి వనం లాంటి అనేక సౌకర్యాలు కేసిఆర్ కల్పించారు. ఆఖరి మజిలీ కోసం వైకుంఠధామాలు నిర్మించారు. మిషన్ భగీరథతో తెలంగాణ ఆడబిడ్డలకు నెత్తిన బిందెను మోసే భారం లేకుండా చేశారు.

ఆగమైన వ్యవసాయాన్ని గాడిన పెట్టేందుకు కేసీఆర్ అనేక వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టారు. దున్నేవాడిదే భూమి అనే నినాదాన్ని నిజం చేస్తూ పోడు పట్టాలు పంచిపెట్టారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కట్టి నీళ్ల వసతి కల్పించారు. 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేశారు. రైతుబంధుతో పెట్టుబడి కష్టాలు తీర్చారు. దాంతో ఒకనాడు ఆకలితో అలమటించిన తెలంగాణలో పుట్లకు పుట్లు వడ్లు పండింది. ఆకలిచావులు లేని, ఆత్మహత్యలు లేని తెలంగాణ సాకారం అయింది.

కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అంగన్వాడీలో పౌష్టికాహారం అందించడంతో గర్భిణులు, తల్లీబిడ్డల చావులు తగ్గాయి. పాలు లేక కల్లు తాగించే దుస్థితి లంబాడా తల్లులకు తప్పింది. గురుకులాలను 1000కి పెంచడంతో తెలంగాణ బిడ్డలు బడిబాట పట్టారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానాలతో రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. సాగు భూమి 131 లక్షల ఎకరాల నుంచి 268 లక్షల ఎకరాలకు పెరిగింది. సమైక్య పాలకుల ఏలుబడిలో 68 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 2023 నాటికి అది 3.5 కోట్ల టన్నులకు పెరిగింది. తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 2014లో 7,778 మెగావాట్లుగా ఉంటే ఇప్పుడు అది 18,567 మెగావాట్లకు ఎగబాకింది. సమైక్య పాలనలో ఆరేడు దశాబ్దాల్లో కేవలం 41 రిజర్వాయర్లు కడితే.. పదేండ్లలో వాటి సంఖ్య 157కు పెరిగింది. దాంతో తెలంగాణవ్యాప్తంగా భూగర్భ జలాలు పెరిగాయి. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టారు.

చేప పిల్లల పంపిణీతో మత్స్య సంపద, గొర్రె పిల్లల పంపిణీతో పశుసంపద పెరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ అమలు చేసిన పథకాలు కోకొల్లలు. కానీ, మార్పు అంటూ వచ్చిన కాంగ్రెస్ మాయలో పడ్డ తెలంగాణ ప్రజలు ఇప్పుడు అరిగోస పడుతున్నారు. రేవంత్ సర్కార్ వచ్చాక ఒక ఏడాదిలోనే పరిస్థితి తలకిందులైంది. అభివృద్ధి, సంక్షేమం నిలిచిపోయి ప్రజలు ఆగమవుతున్నారు. తెలంగాణ బిడ్డలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఫుడ్ పాయిజన్లతో విద్యార్థులు దవాఖానల పాలవుతున్నారు. మూసీ, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు రియల్ మాఫియా కోసం మూగజీవాల గూళ్లు కూల్చుతున్నది. నీళ్లు లేక గ్రామాల్లో పంటలు ఎండుతున్నాయి. తాగునీళ్లు లేక తెలంగాణ గొంతెండుతున్నది.

సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు బీఆర్ఎస్ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ తెలంగాణలో ఉన్నాయి. అప్పట్లో తెలంగాణ సాధన కోసం ప్రజలు టీఆర్ఎస్ వెంట నడిచినట్టే.. ఇప్పుడు కాంగ్రెస్ చేతిలో బందీ అయిన తెలంగాణ విముక్తి కోసం మరో పోరు సలిపేందుకు బీఆర్ఎస్ వెంట నిలబడ్డారు. కాంగ్రెస్‌ను కాలదన్ని, మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారు. తెలంగాణ ఇంటి పార్టీని తలుచుకుంటున్నారు. కేసీఆరే మళ్లీ రావాలని ఆకాంక్షిస్తున్నారు. అందుకే ఏ సమస్య ఉన్నా బీఆర్ఎస్ పార్టీ తలుపు తడుతున్నారు. తెలంగాణ భవన్ గడప తొక్కుతున్నారు. తమ సమస్యలకు పరిష్కారాన్ని తెలంగాణ భవన్ వేదికగా వెతుక్కుంటున్నారు. ఇది కదా అసలైన విజయం.

# ఏప్రిల్ 14 నుంచి తెలంగాణ భూ భారతి

**దశల వారీగా అమలు చేయనున్న ప్రభుత్వం**

**ఆరు మాడ్యుల్స్తో సులభంగా ఉండేలా కొత్త వెబ్సైట్**

**చాట్బాట్తో పాటు ప్రత్యేక యాప్ ఏర్పాటుకు కసరత్తు**

**హైదరాబాద్,కొత్త భూ భారతి చట్టం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి అమల్లోకి రానున్నది.**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 12

ఈమేరకు తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్, 2025 ఆవిష్కరణకు డేట్ ఫిక్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రొవిజన్స్‌తో కొత్త పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. శిల్ప కళావేదికగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్లను సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ ఆదేశించారు.

కొత్త భూ భారతి చట్టం ఒకేసారి అమల్లోకి రావడం లేదు. ఫేజ్ల వారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. మొదటి ఫేజ్ ను ప్రారంభించేందుకు అటు రెవెన్యూ, ఇటు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ధరణిలో 33కు పైగా మాడ్యూల్స్ ఉండగా, భూ భారతిలో కేవలం 6 మాడ్యూల్స్‌తో సమస్యలను సులభంగా పరిష్కరించేలా కొత్త వెబ్సైట్ రూపొందించింది. దీంతో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండానే అప్లికేషన్లు పెట్టుకునే అవకాశం లభించనున్నది. ధరణి పోర్టల్ స్లోగా ఉండటంతో పాటు యూజర్ ఫ్రెండ్లీగా లేదు. దీంతో యూజర్ ఫ్రెండ్లీ భూ భారతిని తీసుకురావడమే కాకుండా.. వెబ్ పోర్టల్ స్పీడ్ను పెంచారు. ఇక అప్పీళ్ల వ్యవస్థ కూడా అందుబాటులోకి రానున్నది. భూ భారతి చట్టంలో తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో అప్పీల్ వ్యవస్థ ఉంది. ధరణిలో ఏం రిజెక్ట్ చేసినా కోర్టులపై ఆధారపడాల్సి వచ్చేది. భూ భారతిలో జిల్లా స్థాయిలోనే అప్పీల్ వ్యవస్థ పెట్టారు. దీంతో రైతులకు సమయం, ఖర్చు ఆదా కానున్నది. గతేడాది డిసెంబర్లో అసెంబ్లీ, కౌన్సిల్లో భూ భారతి బిల్లుకు ఆమోదం లభించింది. గవర్నర్ జనవరి 3వ తేదీన ఆమోదించగా.. జనవరి 20వ తేదీన ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. భూ భారతి పోర్టల్, భూధార్ విధానం, కొత్త పహాణీ వ్యవస్థతో రైతుల




సమస్యలు పరిష్కారమై, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రానున్నాయి.

డౌట్స్ క్లియర్ చేసుకునేందుకు చాట్బాట్

భూ భారతి పోర్టల్లో ఒక చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీంతో పాటు ఒక ప్రత్యేక యాప్ను కూడా తీసుకురావాలని.. ఇందులో ఎం వ్యాలెట్ మాదిరి ప్రతి రైతు వారికి సంబంధించిన వివరాలను టెంపరరీ భూధార్ నంబర్తో కలిగి ఉండేలా తీసుకువస్తున్నారు. ఇక చాట్బాట్లో భూ భారతి పోర్టల్లో ఏదైనా డౌట్ క్లియర్ చేసుకోవాలన్నా చాట్ బాట్ ఉపయోగపడనుంది. ఏ సమస్యకు ఏ అప్లికేషన్ పెట్టుకోవాలి? ఎలాంటి డాక్యుమెంట్లు అవసరమో కూడా చెప్పనున్నది. చాట్‌బాట్ భూ భారతి చట్టం ప్రయోజనాలను, హక్కులను సరళంగా వివరిస్తూ, రైతులను చైతన్యం చేయనున్నది. చాట్‌బాట్ తో రైతులతో పాటు ప్రభుత్వానికి కూడా ఎన్నో ప్రయోజనాలు అందనున్నాయి. తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో సమాచారం కోసం వచ్చే రైతుల రద్దీ తగ్గుతుంది. అధికారుల వర్క్‌లోడ్ తగ్గి, వేగంగా సమస్యలు పరిష్కారం అవుతాయి. పైగా, పోర్టల్ సాంకేతిక సమస్యలను చాట్‌బాట్ గుర్తించి, అధికారులకు నివేదిస్తూ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో కె.ఎన్.ఆర్ విద్యాసంస్థల విజయభేరి...








పిడుగురాళ్ల నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12 పల్నాడుజిల్లా,పిడుగురాళ్లపట్టణంలోని కెఎన్ఆర్ విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన సీనియర్ ఇంటర్ నందు చొప్పవరపు యశ్వంత్ 978/1000(Ht. No. 2515222968) జూనియర్ ఇంటర్ నందు బత్తుల త్రివేణి 406/440(Ht.No.2515125479) నడిగడ్డ ఉస్మా బేగం 419/470(2515126651) మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. అదే విధంగా అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించినందుకు విద్యార్థులను కళాశాల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు,బాడిసమస్తాన్ రావు అధ్యాపకులు సాదినేని నరసింహారావు, మోటమర్రి సోమశేఖర్, బొల్లమాల యాకోబు తదితరులు విద్యార్థులు అభినందనలు తెలిపారు కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు బాడిశ మస్తాన్రావు మాట్లాడుతూ అంతటి ఘనవిజయాన్ని అందించడానికి కారకులైన అధ్యాపకులను, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఇంటర్ ఫలితాల్లో విక్రమ్ కళాశాల విద్యార్థుల విజయకేతనం



నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా నాయుడుపేట రాష్ట్రవ్యాప్తంగా శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నాయుడుపేట పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారు. విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం విక్రమ్ జూనియర్ కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో కరస్పాండెంట్ జలదంకి విజయబాబు రెడ్డి మాట్లాడారు. 2011 సంవత్సరంలో నాయుడుపేటలో ప్రారంభమైన విక్రమ్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టాండర్డ్ ఫలితాలను సాధిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని తెలియజేశారు. నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఎం పిసి లో ఎం హేమంత్ కుమార్ 988 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారని తెలిపారు. అలాగే బైపిసి లో ఏం దిలీప్ రెడ్డి 967 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారన్నారు.సీఈసీ గ్రూపులో ఎల్ సుష్మ 878 మార్కులతో టౌన్ పోస్ట్ సాధించినట్లు తెలియజేశారు. ఎం ఇ సి గ్రూపులో షేక్ సమీర్ 923 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారన్నారు. అలాగే షేక్ హాఫీజ 972, ఎస్ ప్రశాంత్ 962, పి ముని శిరీష 958, పి మనీషా 952, ఎం బాలాజీ 950, ఎం కరిష్మా 949 మార్కులు సాధించినట్లు తెలియజేశారు. ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో వి సాయి శివ ప్రియ 460 మార్కులతో మొదటి స్థానం, కే మాన్య 459 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అలాగే పి నిత్యశ్రీ 457, ఎన్ సుమంత్ 457, వి ముని భావన 456, ఎస్ సంజన 453, షేక్ అక్సా ఫాతిమా 450 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపీసీ గ్రూపులో షేక్ సమీరా 419 మార్కులతో మొదటి స్థానం, ఎం నిషా 417 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. సీఈసీలో షేక్ ఆలియా 428 మార్కులతో మొదటి స్థానం, టి సుచిత్ర 419 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా షేక్ మాలికి ఇల హీర 400 మార్కులు సాధించారని తెలిపారు. ఎం ఇ సి గ్రూపులో షేక్ అబు ఖలీద్ 37 మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మగత ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపక సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కామిరెడ్డి సుబ్బారెడ్డి, ముత్యాల సంఘమిత్ర, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సూళ్లూరుపేట విక్రమ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా నాయుడుపేట రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సూళ్లూరుపేట పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు.మొదటి సంవత్సరం ఎంపీసీలో కె.రామకృష్ణారెడ్డి 462 మార్కులతో మొదటి స్థానం సాధించారు.పి దీక్షిత 452 మార్కులు,ఎన్ సాయి,కె.పురుషోత్తం 451 మార్కులతో తరువాత స్థానాలలో నిలిచారు.అలాగే సెకండ్ ఇయర్ ఎంపీసీలో ఎం ముని కిరణ్ 980 మార్కులతో కళాశాల ప్రథమ స్థానం సాధించారు.కె ముని పూర్ణిమ 979 మార్కులు తో ద్వితీయ స్థానం,వి నందిని, జి రోహిత్ 978 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.అలాగే ఐ రామ్ చరణ్ 974 , డి సుష్మా స్వరాజ్ 955 టీ నిష్మిత 951 సాధించగా బైపీసీ గ్రూపులో ఎం అలీనా 932 మార్కులు షేక్ అలియా 903 మార్కులు సాధించారు.సీఈసీ గ్రూపులో ఐ మధుమిత 860 సాధించింది. శ్రీ ప్రతిభ మరియు విక్రమ్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంతోపాటు క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా పేరు సంపాదించి పెట్టారని కళాశాల కరెస్పాండెంట్ జలదంకి విజయబాబు రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు,లెక్చరర్లు శివ,మంజుభాషిని,రత్న కుమార్, సుధాకర్ శ్రీనివాసులు,చెంగయ్య, రత్నం,షఫీ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీ వజ్ర లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న భాష్యం ప్రవీణ్...





నివాస్ న్యూస్ ప్రతినిధిబెల్లం కొండ ఏప్రిల్ 12 బెల్లంకొండ మండలం కేతవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వజ్ర నరసింహ స్వామిని దర్శించుకున్న పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. తెలుగుదేశం సీనియర్ పార్టీ నాయకులు వెన్నా సాంబశివరెడ్డిని. ఆలయ కమిటీ వారు పూజారి చైర్మన్ ఆలయ మర్యాదలతో సగవరంగా ఆహ్వానించారు ముందుగా సుమారు 15 లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు ఈ కళ్యాణ మండపం దాతని పాశం నరసింహారెడ్డిని వారి కుటుంబ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమం అనంతరం శ్రీ వజ్ర లక్ష్మి నరసింహ స్వామి వారికి పూజలు నిర్వహించారు ప్రత్యేక కోలాటాలతో స్వామి వారి కళ్యాణం వైభోగంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో వెంకటేశ్వర రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పాశం నర్సింహారెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు. ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమంతరావు నాయక్ నాగమణి బాయి నరసింహానాయకు ప్రసాద్ నాయక్ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు అక్కల వెంకటరామిరెడ్డి రసూలు సైదారావు కూటమి నాయకులు పాల్గొన్నారు

# శ్రీ కొండ సింగర్ స్వామి కళ్యాణ మహోత్సవం...





నివాస్ న్యూస్ ప్రతినిధిబెల్లంకొండ ఏప్రిల్ 12 బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కొండ సింగర్ స్వామి కళ్యాణం తూతూ మంత్రంగా నిర్వహించారు స్వామివారికి 24 ఎకరాలు భూమి ఉన్న ఆదాయం లక్షల్లో ఉన్నా అధికారులు మాత్రం స్వామివారి కళ్యాణాన్ని తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు స్వామివారి వద్దకు.రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కోరిన పట్టించుకోవడం లేదు గ్రామ ప్రజలు ఇదేమి కర్మ నాయన స్వామివారికి ఇంత ఆదాయం ఉన్నాగాని సరిగ్గా రోడ్డు కూడా వేయలేకపోతున్నారు అని ఓపోతున్నారు ప్రతి సంవత్సరం కళ్యాణం బాగా చేస్తా అని హామీ ఇవ్వటం ఆ టైమ్ వచ్చే సరికి మరల పాత పద్ధతిలోనే తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు ఇకనైనా మా మీద మా గ్రామం మీద దయ ఉంచి ఈవో వెంకటేశ్వర రెడ్డి మా స్వామివారికి న్యాయం చేయాల్సిందిగా మా గ్రామం తరపున కోరుకుంటున్నాము వెంకటాయపాలెం గ్రామస్తులు అందరం కలిపి మా స్వామివారికి సహకరించాల్సిందిగా కోరుచున్నాము

# ఆవుదేవరకు జూలకంటి పూజలు...!



కారంపూడి నివాస్ న్యూస్ ప్రతినిధి మండల పరిధిలోని మిరియాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఆవుదేవర అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. ముందుగా మిరియాల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండా రామారావు సతీమణి కన్యాకుమారి 4వ వర్ధంతి సందర్భంగా అన్నదానం...



పిడుగురాళ్ల నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుండా రామారావు సతీమణి గుండా కన్యాకుమారి నాలుగవ వర్ధంతి సందర్భంగా శనివారం పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో వేలాదిమందికి మహా అన్నప్రసాదాలు ఈ కార్యక్రమానికి హాజరైన పిడుగురాళ్ల పట్టణ ప్రజా ప్రతినిధులు ప్రముఖులు ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు గుండా రామారావు భవనాసి నరసింహారావు మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు జూలకంటి సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి అడ్మిషన్లు ప్రారంభం. ఎంఈఓ.శ్రీధర్



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి మాచవరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి అడ్మిషన్లు ప్రారంభించామని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ శనివారం తెలిపారు ఇందులో భాగంగానే మాచవరం దళితవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద ఆధ్వర్యంలో గుర్రం జాషువా కాలనీలోని అంగన్వాడి సెంటర్లో విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకుంటున్నామన్నారు అంగన్వాడి సెంటర్లలో ఐదు సంవత్సరాలు నిండిన ఈ విద్యార్థులను నేరుగా ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో జాయిన్ చేస్తున్నామన్నారు అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు ప్రతి అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అక్కడున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకుంటున్నామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు జయప్రద అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అనిత దేవి తేజ అంగన్వాడీ టీచర్ కుమారి తదితరులు పాల్గొన్నారు

# తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా



సత్తెనపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి రూరల్ మండలం నందిగామ గ్రామం.మరియు గుడిపూడి గ్రామాలలో మాతృశ్రీ అచ్చమాంబ పుల్లయ్య స్వామి వార్ల తిరణాల మహోత్సవంలో పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుకన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఫలితాల్లో ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ప్రథమ స్థానం







మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి.. మాచవరం మండలంలోని జీకే జూనియర్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసిన ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ ఫలితాల్లోమాచవరానికి చెందిన ఒకే కుటుంబం నుండి అన్నదమ్ములు ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ లో ప్రథమ స్థానంలో నిలిచారని కాలేజీ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు తెలిపారు ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో షేక్ పీరా మహమ్మద్ 1000 మార్కులకు గాను 917 మార్కులు సాదించి మొదటి స్థానంలో నిలిచారు అలాగే అతని సోదరుడు ఇంటర్ ఫస్టియర్ లో షేక్ జిలావుద్దీన్470 మార్కులు గాను 426 మార్కులు ప్రథమ స్థానంలో నిలిచారు అలాగే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రేగులగడ్డ గ్రామానికి చెందిన కొండా బిబి470 మార్కులు గాను 423 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా విద్యార్థులను కాలేజీ యాజమాన్యం అభినందించారు అలాగే జీకే విద్యాసంస్థల డైరెక్టర్ గంధం చెన్నకేశవులు గంధం శ్యామ్ బాబులు కూడా విద్యార్థులను అభినందించారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కాలేజీ యాజమాన్యాన్ని అభినందించారు

# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లు అందిస్తాం మీడియాతో అంగన్వాడీ సూపర్వైజర్ ఉమాదేవి

కారంపూడి నివాస్ న్యూస్ ప్రతినిధిఅంగన్వాడీ కేంద్రాలలో మురిగిపోయిన కోడిగుడ్లు అనే కథనానికి అంగన్వాడీ సూపర్వైజర్ ఉమాదేవి స్పందించారు. పౌష్టిక ఆహార కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మంచి కోడిగుడ్లనే అందిస్తున్నామని వేసవి కాలం కావడంతో పొరపాటున ఇటువంటి కోడిగుడ్లు వచ్చి ఉండవచ్చని కోడిగుడ్లు సప్లై చేసే కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎవరైనా బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ఇలాంటి గుడ్లు వచ్చినట్లు అయితే సంబంధిత అంగన్వాడీ కేంద్రంలో తెలియజేయాలనీ ఆమె కోరారు.కారంపూడి సెంటర్ (4)మిగిలిన లబ్ధిదారులను విచారించగా కోడి గుడ్లు బాగానే ఉన్నాయని తెలిపారు....

# విశాఖలో ప్రపంచ హోమియోపతి డే వేడుకలు

ఎంవిపి కాలనీ (విశాఖ) : ప్రపంచ హోమియోపతి వేడుకలను గురువారం విశాఖలో ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం డిస్ట్రిక్ట్ హోమియో మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అత్తిలి హైమావతి సభాధ్యక్షతన సిరిపురంలో ఆమె కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోడిస్ట్రిక్ట్ హోమియో మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కొండపి యస్ వి గణేష్ బాబు మాట్లాడుతూ హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హనేమాన్ జన్మదినాన్ని హోమియోపతి డే గా ఏప్రిల్ 10 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని ఆయన హోమియో వైద్య విధానాన్ని కనిపెట్టడానికి ఎంతో శ్రమించారు అది సేఫ్ మెడిసిన్ గా ప్రూ అయినాక ప్రపంచానికి తెలియపరిచారని అన్నారు. ఇటువంటి వైద్య విధానానికి సంబంధించిన వ్యక్తులందరూ హనేమాన్ ఒక కారణజన్ముడని ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్య విధానాన్ని కనుక్కున్నారు తెలిపారు. ఆయన హోమియోపతి పితామహుడు అంతేకాకుండా ఇంగ్లీష్ వచ్చాన్ని అలోపతి గా కూడా ఆయనే నామకరణం చేశారని ఆయన అన్నారు. విశాఖపట్నంలో ప్రముఖ వైద్యులు హోమియో వైద్యులు డాక్టర్ ఆకెళ్ళ సూర్యనారాయణ , ఏ వి ఆర్ మూర్తి , మాస్టర్ ఇ కే , డాక్టర్ గోవర్ధన్ డాక్టర్ డబ్బీరు గౌరీ శంకర్ , డాక్టర్ ఎంఆర్ఆర్ శర్మ , డాక్టర్ కె ఎస్ శాస్త్రి , డాక్టర్ కొండపి నాగేశ్వరరావు వంటి వారు విశాఖపట్నంలో ఉచిత వైద్య సేవ చేసి హోమియో వైద్యానికి వన్నె తెచ్చారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవటం చాలా ఆనందదాయకం అని అన్నారు,

# జూనియర్ ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

బండి ఆత్మ కూర్ :నివాస్ న్యూస్ ప్రతినిధి నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల కేంద్రంలో జూనియర్ ఇంటర్ విద్యార్థి చిన్న మస్తాన్(16) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బండి ఆత్మకూరు జూనియర్ కళాశాలలో మస్తాన్ చదువుతున్నాడని, మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

రాయచోటి నివాస్ న్యూస్ ప్రతినిధి ఇంటర్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. అన్నమయ్య జిల్లా 2025 అకడమిక్ ఇయర్‌లో 60 శాతంలో మొదటి సంవంత్సరం 23, 80 శాతంలో ద్వితీయ సంవత్సరం 14 స్థానాల్లో నిలిచింది. గత ఏడాడితో పోల్చితే ఒక స్థానం తగ్గింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 13,108 మంది విద్యార్థులు హాజరు కాగా 7814 మంది విద్యార్థులు పాసై 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 11,486 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 9,175 మంది విద్యార్థులు పాస్ కాగా 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ మొదటి సంవత్సరం 991 మంది విద్యా ర్థులు పరీక్ష రాయగా 771 మంది పాస్ కాగా 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 895 మంది పరీక్ష రాయగా 702 మంది పాస్ కాగా 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాలలో అన్నమయ్య జిల్లా రాష్ట్రంలో మొదటి సంవత్సరంలో 23వ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 14వ స్థానంలో నిలించింది. ఎపి రేసి జూనియర్ కాలేజ్ మొదటి సంవత్సరం 222 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 210 మంది విద్యార్థులు పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 216 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 215 మంది విద్యార్థులు పాసయ్యారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 55 మంది పరీక్ష రాయగా 53 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 102 మంది పరీక్ష రాయగా 97 మంది పాసయ్యారు. ఎపిఎస్‌డబ్ల్యూ రెసిడె న్షియల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 513 మంది విద్యా ర్థులు పరీక్ష రాయగా 411 మంది పాసయ్యారు.ద్వితీయ సంవత్సరంలో 434 మంది పరీక్ష రాయిగా 383 మంది పాసయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మొదటి సంవత్సరం 2268 మంది పరీక్ష రాయగా 1247 మంది పాస య్యారు. ద్వితీయ సంవత్సరంలో 2037 మంది విద్యార్థులు హాజరు కాక 1549 మంది పాసయ్యారు. హైస్కూల్ ప్లస్ మొదట సంవత్సరంలో 333 మంది విద్యా ర్థులు పరీక్షకు రాయగా 80 మంది మాత్రమే పాసయ్యారు. ద్వితీయ సంవత్స రంలో 66 మంది పరీక్షలు రాధిక 43 మంది మాత్రమే పాస్ అయ్యారు. కెజిబివి జూని యర్ కళాశాలలో మొదటి సంవత్సరం 401 మంది పరీక్ష రాయిగా 290 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 289 మంది పరీక్ష రాయగా 245 మంది పాసయ్యారు. మోడల్ స్కూల్ మొదటి



సంవత్సరంలో 1520 మంది పరీక్ష రాయిగా1036 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 1074 మంది పరీక్ష రాయగా 905 మంది పాసయ్యారు. ప్రయివేట్ యునైడెడ్ జూని యర్ కళాశాలలో మొదటి సంవత్సరం 7648 మంది పరీక్ష రాయిగా 4355 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 7134 మంది పరీక్ష రాయిగా 5607 మంది పాసయ్యారు. ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 991 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 702 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 895 మంది పరీక్ష రాయగా 702 మంది పాసయ్యారు. అయితే హై స్కూల్ ప్లస్ జూనియర్ కళాశాలలో మాత్రం ఉత్తీర్ణత శాతం చాలా దారుణంగా పడిపో యింది. రాజం పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నాగ జోష్ణ 470కి 463, వైష్ణవి 500కు 472, మోనిష్ 470కి 462, బి.కొత్తకోట కళాశాల నుండి హర్షవర్ధన్ 440కి 424, సాయి కీర్తన 1000కి 957, గుర్రంకొండ ప్రభుత్వ జూనియర్ కళా శాల నుండి నబీద 1000కి 970, మదనపల్లె ప్రభుత్వ బాలికల కళాశాల నుండి ఎబి ఇక్రామ 1000కి 959, ఫిర్ దోస్‌కు 1000కి 982, చొప్పున మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలల ప్రతిష్టను మరింత పెంచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేసిన ఆధ్యాపకులను ఇంటర్మీడియట్ విద్యా జిల్లా అధికారి కృష్ణయ్య అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో 12, 13 స్థానాలు



విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి ఇంటర్ ఫలితాల్లో విజయనగరం జిల్లా ఫస్ట్ ఇంటర్ 12వ స్థానం, సెకెండ్ ఇంటర్‌లో 13వ స్థానంలోనూ నిలిచింది. జిల్లాలో మొదటి ఇంటర్ లో జనరల్ విద్యార్థులు 17,636మంది హాజరు కాగా 11,525 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 65 శాతం ఉ త్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 15,512 మంది హాజరు కాగా 12,340 మంది ఉత్తీర్ణులై 80శాతం ఫలితాలు సాధించారు. ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారు. ప్రథమ ఇంటర్లో బాలురు 7937 మందికి గాను 5187 మంది ఉత్తీర్ణులై 65.35 శాతం, బాలికలు 9699 మందికి గాను 6339 మంది ఉత్తీర్ణులై 65.35 శాతం నమోదు చేశారు.ద్వితీయ ఇంటర్ లో బాలురు 6824 మంది విద్యార్థులకు గాను 5430 మంది ఉత్తీర్ణులై 79.57 శాతం, బాలికలు 8688 మందికి 6910 మంది ఉత్తీర్ణులై 79.53 శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్ ఒకేషనల్ ప్రథం సంవత్సరంలో 53.87 శాతం, ద్వితీయ ఇంటర్ లో 60.82 శాతం ఫలితాలు నమోదు చేశారు.ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో చైతన్యకళాశాలకు చెందిన బలగ జయేంద్ర నాయుడు 990, బైపిసిలో పి.లావణ్యశ్రీ 989 మార్కులు సాధించారు. శ్రీ వెంకటేశ్వర ఎఐఎటి ఐఐటి నీట్ అకాడమికి చెందిన బి.రోషిని ద్వితియ ఇంటర్ ఎంపిసిలో 989 మార్కులు సాధించారు. బైపిసిలో పైలా సింగ్ 987 మార్కులు సాధించారు.

పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు మే 12 నుంచి 20వ తేదీ వరకు అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్‌బోర్డు అధికారులు తెలిపారు.

మొదటి ఇంటర్లో..

మొదటి సంవత్సరం 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి 1828మంది హాజరు కాగా 885 మంది ఉ త్తీర్ణులయ్యారు. 48.41 శాతం ఫలితాలు నమోదు చేశారు. 13 మోడల్ స్కూల్స్ నుంచి 1105 మందికి గాను 880 మంది ఉత్తీర్ణులై 79.63 శాతం ఫలితాలు నమోదు చేశారు. 19 కెజిబివి పాఠశాలల నుంచి 589 మంది పరీక్ష రాయగా 432మంది ఉత్తీర్ణులై 73.34 శాతం ఫలితాలు నమోదు చేశారు. 8 సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి 380మందికి, 314 మంది ఉత్తీర్ణులై, 82.63 శాతం ఫలితాలు నమోదు చేశారు. 5 అప్ గ్రేడ్ చేయబడిన ప్రభుత్వ హై స్కూల్ నుంచి 98 మందికి,19 మంది ఉత్తీర్ణులై,19.38 శాతం ఫలితాలు నమోదు చేశారు. 83 ప్రైవేట్ కళాశాలల నుంచి మొదటి ఇంటర్‌లో 13429 మందికి గాను 8799 మంది ఉత్తీర్ణులై 66.52 శాతం ఫలితాలు సాధించారు.

ద్వితీయ ఇంటర్ లో

19 ప్రభుత్వ కాలేజీల్లో మొత్తం 1376 మంది విద్యార్థులకు 958 మంది ఉత్తీర్ణులై 69.62 శాతం, 13 మోడల్ స్కూల్స్ నుంచి 853 మందికి 790 మంది ఉత్తీర్ణులై 92.61 శాతం, 19 కెజిబివిల నుంచి 419 మందికి 388 మంది ఉత్తీర్ణులై 92.60 శాతం సాధించారు. 8 సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి 298 కి 274 మంది ఉత్తీర్ణులై 91.90 శాతం, హైస్కూల్ ప్లస్ ధర్మవరం నుంచి 10 మందికి 9 మంది ఉ త్తీర్ణులయ్యారు. 83 ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుంచి 12,439 మంది విద్యార్థులకు 9780 మంది ఉత్తీర్ణులై 78.68 శాతం ఫలితాలు నమోదు చేశారు.

కెజిబివి విద్యార్థినుల ప్రతిభ

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో అద్భుత ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం మొత్తం 824 మంది విద్యార్థినులలో 641 మంది ఉత్తీర్ణత సాధించి 78శాతం విజయం నమోదు చేసారు. ద్వితీయ ఇంటర్‌లో 637 మంది విద్యార్థినులలో 581 మంది ఉత్తీర్ణత సాధించి 91శాతం సాధించారు.

# స్త్రీనిధి రుణం తగ్గింపునకు యోచన

పాచిపెంట: నివాస్ న్యూస్ ప్రతినిధి : ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ.0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఎక్కువ మంది సభ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుంచి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని సెర్ప్ అదనపు సిఇఒ కె.శ్రీరాములునాయుడు సూచించారు. మండలంలోని అమ్మవలసలో డిఆర్‌డిఎ పీడీ సుధారాణితో శనివారం పర్యటించారు. వార్షిక అప్పులు, జీవనోపాదులు ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందన్నారు. రాష్ట్రంలో 1.50 వేల మంది ఎన్యూమీటర్ లను నియమించి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గంగమ్మ గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పడి మెరుగైన ఆదాయం వచ్చే పద్ధతులు నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చేయాలని సూచించారు. గతంలో తీసుకొన్న అప్పులు ఏ జీవనోపాధి కోసం వినియోగించారని సభ్యులను ప్రశ్నించగా, అదే గ్రామానికి చెందిన లక్ష్మీ గణపతి సంఘానికి చెందిన రౌతు లక్ష్మి గతంలో బ్యాంక్ లింకేజ్ రుణం రూ. 70 వేలు తీసుకున్నామని, రోజుకు 10 లీటర్ల పాలు అమ్మగా, నెలకు రూ.12 వేలు



ఆదాయం వస్తుందని సిఇఒకు తెలిపారు. సర్వే చేస్తున్న ఎన్యూమునేటర్ జట్ల పార్వతి మాట్లాడుతూ సభ్యులకు సర్వే ఏ విధంగా చేస్తున్నావని, ఒక సభ్యురాలి ఆదాయం ఏవిధంగా లెక్కిస్తు న్నారని ప్రశ్నించగా, ప్రస్తుతం వస్తున్నా ఆదాయంలో ఖర్చులు పోనీ వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా లెక్కిస్తున్నామని తెలుపగా, అదనపు సిఇఒ సంతృప్తి చెందారు.

# ఊపేయడానికి సిద్దమైన హాట్ బ్యూటీ!




అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. 'ఇస్మార్ట్ శంకర్' తో హాట్ బ్యూటీ గా వెలుగులోకి వచ్చిన నభా నటేష్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. దీంతో నభా అవకాశాలకు దూరమైంది. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇన్ స్టాలో వెడెక్కించే ఫోటోలతో..భంగిమలతో అలరిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్యూటీ ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. అదీ బాలీవుడ్ లో ఆ ఛాన్స్ రావడం విశేషం. సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్- పీపూల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు హిందీలోనే నిర్మిస్తున్నాయి. ఇందులో ఐటం పాటకు పలువురు భామల్ని పరిశీలించి చివరిగా నభా నటేష్ ని ఎంపిక చేసారు. ఈ పాట కోసం హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ని సిద్దం చేసారు. నేటి నుంచే ఆ పాట చిత్రీ కరణ కూడా మొదలవుతుందని సమాచారం. ఇప్పటి వరకూ నభా నటేష్ ఐటం పాటల్లో నటించలేదు. తొలిసారి ఆ రకంగానూ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. హీరోయిన్ అవకాశాలు లేని నేపథ్యం లో? మొదలైన ఈ కొత్త జర్నీతోనైనా బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగులో చివరిగా డార్లింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా గత ఏడాది రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త ప్రాజెక్ట్ దేనికి సైన్ చేయలేదు.

# ఐకాన్ స్టార్.. 22 ఏళ్ల బ్లాక్ బస్టర్ జర్నీ!

స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. 2003లో గంగోత్రితో అరంగేట్రం చేసిన బన్నీ, మొదటి సినిమా నుంచే తన ప్రత్యేకతను చాటాడు. తర్వాత వచ్చిన ఆర్య సినిమాతో యూత్ ఐకాన్‌గా నిలిచిన అతడు.. 'బన్నీ', 'దేశముదురు', 'పరుగు', 'ఆర్య 2' లాంటి హిట్ సినిమాలతో తన స్టైల్, డాన్స్, యాక్టింగ్‌కు మాస్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నాడు. బన్నీ ప్రయాణంలో వేదం, జులాయి, సరైనోడు, దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురములో' వంటి చిత్రాలు నటుడిగా అతన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి. ఇప్పుడైతే 'పుష్ప' సినిమా అతని కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చింది. దర్శకుడు సుకుమార్‌తో కలిసి చేసిన ఈ మాస్ యాక్షన్ డ్రామా రెండు భాగాలుగా తెరకెక్కింది. 'పుష్ప 2: ది రూల్' ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్‌ను మరింత పక్కాగా తీసుకువచ్చి అంతే కాకుండా, ఈ సినిమాతో బన్నీ నేషనల్ అవార్డ్ గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా నిలిచాడు. ఇది అతని కెరీర్‌లోనే గోల్డెన్ మైలురాయి. పుష్ప 2 తర్వాత బన్నీ స్పీడ్ మోడ్‌లోకి వెళ్లాడు. ఇంతకాలం ఒకే ప్రాజెక్ట్‌పై ఫోకస్ చేసిన బన్నీ, ఇప్పుడు ఒకేసారి రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నాడు. అట్లీ దర్శకత్వంలో ఓ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా.. రెండూ పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ అవుతున్నాయి. రెండు సినిమాలను 2025లో బ్యాక్ టు బ్యాక్ సెట్స్‌పైకి తీసుకురావాలనే తపనతో బన్నీ ముందుకెళు తున్నాడు. ఫ్యాషన్, హ్యాండ్‌సమ్‌నెస్, స్టైల్.. ఇలా. బన్నీ యూత్‌లో మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌లోనూ మంచి క్రేజ్




సంపాదించుకున్నాడు. గత రెండు దశాబ్దాల్లో బన్నీ చేసిన ప్రయోగాలు, విజయాలు చూసిన అభిమానులకు ఇప్పుడు అతనిలో ఉన్న విజన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ పాన్ ఇండియా స్టార్స్‌లో అత్యంత బిజీ హీరోగా ఉన్నాడు. 'పుష్ప' క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే కాకుండా.. దాన్ని దాటిపోయే విధంగా ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నాడు. 22 సంవత్సరాల సినీ ప్రయాణంలో ఎన్నో రికార్డులను సాధించిన అల్లు అర్జున్.. మరో రెండు దశాబ్దాలు కూడా అగ్రస్థానంలోనే ఉంటాడని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. మరి అట్లీ, త్రివిక్రమ్ సినిమాలతో బన్నీ ఇంకెంత ఎత్తుకు చేరుకుంటాడో చూడాలి.

# మహేష్ ఫ్యాన్స్‌కి బిగ్ గుడ్ న్యూస్..!

అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ తర్వాత ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో సినిమా షూటింగ్‌కి జాయిన్ అయ్యాడు. హైదరాబాద్‌లో ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను పూర్తి చేశాడు. మహేష్ బాబు నటిస్తున్న ఈ సినిమాను రాజమౌళి ఎప్పుడు విడుదల చేసేది క్లారిటీ లేదు. కానీ రాజమౌళి గత సినిమాలకు తీసుకున్న టైమ్‌ను చూస్తే మహేష్ బాబు సినిమాకు కూడా కనీసం రెండేళ్లు మేకింగ్‌కు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్యాప్ లో మహేష్ బాబు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అంతే కాకుండా మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా : ది లయన్ కింగ్ సినిమాను ఆస్వాదిస్తున్నారు. మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా సినిమాకు తెలుగు



రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ముఫాసా సినిమాకు తెలుగులో మహేష్ బాబు క్రేజ్ కారణంగా మంచి స్పందన దక్కింది. భారీ వసూళ్లు సాధించిన సినిమాగా ముఫాసా హాలీవుడ్ సినిమాల సరసన నిలిచింది. థియేట్రికల్ రిలీజ్‌లో హిట్ అయిన ముఫాసాను ఎప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ చేస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముఫాసా సినిమాను ఎట్టకేలకు ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.

## నివాస్ న్యూస్ సినిమా

# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.